4. **16,17,18-5-2008** : విజయవాడలో కార్యకర్తల శిక్షణా శిబిరం. డా॥ సమరం ప్రారంభకులు. డా॥ విజయం, బాబుగోగినేని, సాంబశివరావు, ఎ.సుహాసిని మొదలగువారు వక్తలు.

5. **29-8-2008** : కరీంనగర్ జిల్లా రామగుండం 27వ వార్డు వీర్లపల్లిలో మంత్రాలు చేస్తున్నారన్న నెపంతో తల్లీకొడుకులపై దాడి. దాన్ని ఖండిస్తూ యం.యన్.గుప్తా ఆధ్వర్యంలో సభ. నాస్తిక వెంకన్న, రాజమొగిలి, పి.రాజనర్సు, రామస్వామి లు వక్తలు

6. **21-9-2008** : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో 'మానవీయ విలువలు-సంస్కృతి'పై సదస్సు. ఆర్.బుచ్చయ్య అధ్యక్షత. సాంబశివరావు, జె.వి.వి., లోక్‌సత్తా స్థానిక నాయకులు వక్తలు.

7. **1-10-2008** : హైదరాబాద్ 'సెంట్రల్ బ్లడ్‌బ్యాంక్'లో మా.వి.వే. కార్యకర్తల రక్తదానం.

## <u>2009 సంవత్సరంలో...</u>

8. **3-1-2009** : నల్గొండ జిల్లా హుజూర్‌నగర్‌లో 'మానవీయ విలువలు'పై సదస్సు. తుమ్మా భాస్కర్, జానకి, సాంబశివరావు వక్తలు.

9. **11-1-2009** : వరంగల్ జిల్లా హనుమకొండలో జిల్లా స్థాయి అధ్యయన తరగతులు. ప్రొ॥ బుర్రరాములు, తుమ్మా భాస్కర్, చెలిమెల రాజేశ్వర్. విక్రమ్, డా॥ యం.ఎఫ్.గోపినాథ్, టి.వి.రావు, డి.హెచ్.రావు మొ॥వారు వక్తలు.

10. **23,24-5-2009** : కరీంనగర్ జిల్లా గోదావరి ఖనిలో జిల్లా కార్యకర్తల శిక్షణాశిబిరం. యం.యన్.గుప్తా, నాస్తిక్ వెంకన్న, రాజమొగిలి, డి.హెచ్.ఆర్., చెలిమల రాజేశ్వర్, కార్తిక్ నవయాన్, గుమ్మా వీరన్న, బి.సుధాకర్ వక్తలు.

11. **31-5-2009** : కరీంనగర్ జిల్లా రాజాపూర్ మంత్రాలనెపంతో 75 ఏళ్ళ వృద్ధురాలి హత్యను ఖండిస్తూ బహిరంగసభ. పి.సత్తెయ్య, నాస్తిక వెంకన్న, ఎస్సై వెంకటేశ్, రాజనర్సు మొ॥వారు వక్తలు.

12. **6-9-2009** : నల్గొండ జిల్లా అధ్యయన తరగతులు, భువనగిరిలో. విష్ణుచారి అధ్యక్షత. పుట్టా సురేంద్రబాబు, బాబుగోగినేని, సాంబశివరావు వక్తలు.

13. **18,19-9-2009** : ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తల అధ్యయన తరగతులు, లక్సెట్టిపేట-తాసిల్దార్ శ్యామల, జర్నలిస్ట్ మునీర్, పి.సత్తెయ్య, పరమాచారి, అబ్దుల్ మన్నన్, కె.వి.ఆర్., నర్సయ్య, తుమ్మా భాస్కర్, కార్తిక్ నవయాన్, సాంబశివరావు వక్తలు.

14. **12-9-2009** : హైదరాబాద్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆస్పత్రిలో కార్యకర్తల రక్తదానం.

15. **14-9-2009** : విశాఖపట్నం జిల్లా పరవాడ మండలంలో 20మంది రక్తదానం. నిర్వహణ యం.యస్.యన్.మూర్తి.

16. **30-9-2009** : పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరులో షిర్డీసాయి విగ్రహంనుంచి తేనె కారటం మోసపు చర్య అంటూ కరపత్రాల పంపిణీ. నిర్వహణ టి. లక్ష్మయ్య.

17. **2-11-2009** : కరీంనగర్ జిల్లా కందుగుల గ్రామంలో మా.వి.వే. జిల్లా అధ్యక్షులు బుచ్చయ్య తండ్రి ఐలయ్య సంస్మరణ సభ. కె.పోచయ్య, యస్.వెంకటస్వామి, సాంబశివరావు, కె.వి.ఆర్., బి.సుధాకర్ వక్తలు.

18. **15-11-2009** : ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట యన్.కిషన్ తల్లి మృతికి సంస్మరణ సభ. కె.పరమాచారి అధ్యక్షత. కె.పోచయ్య, జ్యోతికుమార్, నర్సయ్య, సాంబశివరావు, మలయశ్రీ మొ॥వారు వక్తలు.

## <u>2010 సంవత్సరం</u>

19. **15-1-2010** : హైదరాబాద్, సరూర్‌నగర్‌లో సంపూర్ణ సూర్యగ్రహణం సందర్భంగా, విజ్ఞాన ప్రచార సమావేశం. కె.వి.ఆర్. నిర్వహణ.

20. **13-3-2010** : హైదరాబాద్, మల్లాది సుబ్బమ్మ ట్రస్టువారు మా.వి.వే.కి లక్షరూపాయల అవార్డు బహూకరణ.

21. **1,2,3,-5-2010** : హైదరాబాదులో యువతకు శిక్షణా శిబిరం, సైన్స్ పార్క్ స్కూల్, ఉప్పరపల్లి, హైద్రాబాద్. నిర్వహణ హైద్రాబాదుశాఖ. బొర్రాగోవర్ధన్, డా॥ బ్రహ్మారెడ్డి, బాబుగోగినేని, టి.వి.రావు, ఇ.చంద్రయ్య, డి.హనుమంతరావు మొ॥వారు వక్తలు.

22. **29-8-2010** : శ్రీకాకుళం జిల్లాలో మా.వి.వే. పరిచయసభ. నిర్వహణ సిహెచ్.ఉమామహేశ్వరరావు. యం.యస్.యన్.మూర్తి ప్రధాన వక్త.

23. **10-9-2010** : ఆదిలాబాద్ జిల్లాశాఖ సమావేశం. పరిశీలకులు యం.యస్.యన్.మూర్తి, యం.యన్.గుప్తా.

24. **12-9-2010** : హైదరాబాదు దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆస్పత్రిలో మా.వి.వే. రక్తదాన శిబిరం.

25. **16-9-2010** : నల్లగొండ జిల్లా ఖైతాపూర్‌లో బాణామతి హత్యలు. జిల్లా అధ్యక్షులు విష్ణుచారి నేతృత్వంలో పరిశీలకులుగా భాస్కరరెడ్డి, కాచరాజు జయప్రకాష్, వెంకటేష్‌లు.

26. **19-9-2010** : హైదరాబాద్ శాఖ సమావేశం. స్వరాజ్యలక్ష్మి, కె.హనుమంతరావులు నిర్వహణ. నూతన కార్యవర్గం ఎంపిక. ముఖ్యవక్తలు బాబుగోగినేని, వి.లక్ష్మణరెడ్డి.

27. **4-10-2010** : హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీలో మంత్రి గీతారెడ్డి గారిచే మా.వి.వే. అధ్యక్షులు విక్రమ్‌కు త్రిపురనేని రామస్వామి స్మారక హేతువాద ప్రచారం అవార్డు బహూకరణ.

28. **8-10-2010** : ఆం.ప్ర.షె.కు.సంక్షేమ సంఘం, బి.హెచ్.ఇ.ఎల్. వారి నిర్వహణలో 'మూఢనమ్మకాలు-విశ్లేషణ'పై అవగాహనా సదస్సు. ముఖ్యవక్తలు విక్రమ్, స్వరాజ్యలక్ష్మి, సాంబశివరావు, వైద్యనాథన్.

29. **10-10-2010** : బి.సుధాకర్ అధ్యక్షతన వరంగల్ జిల్లా హనుమకొండలో జిల్లా కార్యకర్తల సమావేశం. ముఖ్యవక్త టి.రాములు.

30. **24-10-2010** : విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర జిల్లాల మహాసభ. నిర్వహణ విశాఖ జిల్లా శాఖ. బి.కనకరాజు, ఎన్.బి.మూర్తి, యం.యస్.యన్.మూర్తి వక్తలు. పరిశీలకులు విక్రమ్.